స్థాపితము 1926 అక్షరము నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 79 | హైదరాబాద్ 24-3-1963 ఆదివారము | 6 పేజీలు 10 నయాపైసలు

వేనవిలో రాష్ట్రపతి అమెరికా, బ్రిటన్‌ల పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 23: ఈ వేనవిలో యునైటెడ్ స్టేట్సు, బ్రిటన్‌ల పర్యటించవలసినదిగా రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ప్రసిడెంట్ కెన్నెడి ఎలిజబెత్ రాణిమండి ఆహ్వానాలు అందాయి.

ప్రసిడెంటు రాధాకృష్ణన్ యునైటెడ్ స్టేట్సుకు జూన్ 2 న వచ్చి వాషింగ్‌టన్‌లో కెన్నెడి అతిథిగా జూన్ 3,4 తేదీలు ఉండి జూన్ 11 వరకు ఇతర స్థలాలు దర్శించి బ్రిటన్ వెళ్లుతారు. లండన్‌కు 12 జూన్ న చేరుతారు. 18 రోజులు బ్రిటన్‌లో గడిపి జూన్ 28 న భారత దేశానికి బయలుదేరుతారు.



శ్రీశైలం-పోచంపాడు ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశగూర్చి మున్ముందుపరిశీలన

గుల్హాతి కమిషన్ నివేదికపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాల వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 23

కృష్ణా-గోదావరి నదీ లోయ ప్రాంతాల అభివృద్ధి వరచడానికి బృహత్ పథకాల తయారీకి కేంద్ర వ్యవస్థకొరకటి ఏర్పరచాలన్న గుల్హాతి కమిషన్ సిఫారసును కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణానికి గూడా కేంద్రం తన ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం ఈ నదులలో లభించు నీటి వివరాల లెక్కలు అసంపూర్తిగా ఉన్నందున రాష్ట్రాల వారిగా నీటి పంపకం చేయడం ఈ దశలో సాధ్యపడదని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహీం నేడు లోకసభలో ప్రకటించారు.

కృష్ణా-గోదావరి నదీజలాల పంపకము గురించి గుల్హాతి సంఘం నివేదికను లోక్‌సభలో ఇవాళ సమర్పిస్తూ, కేంద్ర ప్రభుత్వపు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి హాఫీజ్ మహమద్ ఇబ్రాహీం చేసిన ప్రకటనలో కొన్ని ముఖ్యాంశాలు:-

గుల్హాతి సంఘం సేకరించిన వివరాలనుబట్టి, అనేక సంవత్సరాల క్రిందట ప్రారంభించిన ప్రాజెక్టులలో అనేకం ఇంకా పూర్తి కాలేదని స్పష్టపడుతోంది. వీటిలో కొన్నింటిని పూర్తి చెయ్యడానికి ఇంకా అనేక సంవత్సరాలు పటుతుంది. అవి పూర్తి అయిన తర్వాత కూడా సాగుకు నీటి నీటిని వినియోగించడానికి తగ పెట్టవర్తి

గుంటూరులో పొగాకు పనివారి సమ్మె

పనివేళలు తగ్గించాలన్న డిమాండ్ పై

హైదరాబాద్, మార్చి 23

గుంటూరులోని వి. సోమసుందరం టుబాకో ఎక్స్‌పోర్ట్స్ కంపెనీలో పనిచేయు కార్మికులు 720 మందికి పైగా గత బుధవారమునుంచి సమ్మెచేస్తున్నట్లు తెలుస్తున్నది. కార్మికులు తమ పనివేళల గడువును ఆరగంట తగ్గించవలసిందని డిమాండ్ చేస్తున్నట్లు యిక్కడికి అందినవార్తలో తెలుపబడినది.

కొత్తగూడెం కాలరీలలో ప్రమాదం

ఒకరుమృతి, 4 గురికి గాయాలు

కొత్తగూడెం, మార్చి 23

కొత్తగూడెం కాలరీల గనులలో నిన్న పాయంత్రం సంభవించిన ప్రమాదములో ఒక కార్మికుడు వెంటనే మృతిచెందాడని మరోనలుగురు తీవ్రముగా గాయపడ్డారని తెలుస్తున్నది. గాయపడ్డవారిని చికిత్సనిమిత్తం ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

పెండ్లికన్నముందు

పెండ్లి తరువాత వైవమీ శెట్టిశారణము వల్ల వైవ స్త్రీ పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 43 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ శౌహాక్ (Govt Regd) గారిని సంప్రదించిన క్రొత్త యౌవ్వనమును, పుష్టిని పొందగలరు. పిశెట్టి సంశోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సఅందుబడును. చికిత్స విషయములు రహస్యముగా మంచబడును. మరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.

మేనేజర్ కుర్షిద్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

బాంబుల్ చమన్, నయాదియాలాడ్డ్ ఎదుట, పబ్లిక్ గార్డెన్ రోడ్,

హైదరాబాద్-ఆం. ప్ర.

అయుర్వేద ఇంజక్షన్లు

ఆధునిక పరికరములతో శాస్త్రీయముగా మా లేబొరేటరీలో తయారైన అయుర్వేద ఇంజక్షనుల శ్యాటలాగు వైద్యులకు ఉచితం.

ఇండియన్ మెడిసిన్ వర్క్స్,

విజయవాడ-2

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునదేమనగా శ్రీ షబ్బీర్ ఖాన్ వల్ల బహద్దుర్ ఖాన్ నిర్మల్ గారి ఇల్లు శ్రీ కె. రాజారెడ్డి వల్ల గంగారెడ్డి రెండిల్ శాఖ అయ్యాడగారు కొంటున్నారు. ఈ ఇల్లు పయిన ఎవరికైన ఎలాంటి ఆక్షేపణలున్న వారం రోజులలో ఈ దిగువ అడ్రసుకు తెలియపరచగలరు. తదుపరి ఎలాంటి ఆక్షేపణలు ఉన్న తెల్లనేవు.

ఇట్లు

కె. రాజారెడ్డి,

C/o వెంకటేశ్వర్ ఎలక్ట్రిక్ స్టోర్, నిర్మల్.

ప్రకటన

వివరము:- హైదరాబాద్ పెద్దబాలాజీ దయారా ప్రాంతంలో సర్వే నెంబర్లు 74, 75, 48/1/3. పైన పేర్కొనబడిన ఆస్తి వారసత్వపు హక్కులకలిగియున్న కీర్తిశేషులైన భాగ్యలక్ష్మి వర్ధిన్ భార్య శ్రీమతి హైదర్ బీ అయిన నేను పూర్తి హక్కు గలిగియున్నాను. అందులోవున్న చట్టపరమైన లేకముగా నాకు సంబంధించిన పైఆస్తిని శ్రీ పింగళి వెంకట రామారెడ్డిగారు నన్ను సంప్రదించకుండా ప్లాట్లుగాచేసి అమ్ముటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. కావున పై ఆస్తిని కొనుటకుగాను ఎవరయిన ఏ విధమైన వ్యవహారములు జరిపేయెడల చెల్లనేరవు. అట్టి వాటికివే జరిపే చర్యలకు వారే బాధ్యులగుదురు.

ఇట్లు

శ్రీమతి హైదర్ బీ

శుభకృత్ సం॥ ఫాల్గుణ బ॥ చతుర్దశి రా 9-15 శతభిషం ఉ 8-27 పూ శా తె 5-50 వ వ 2-9 మొ: 8-35 వరకు (శాలివాహన శకము: 8-1-1889) 24-3-1968 ఆదివారము

శుభకృత్ సం॥ ఫాల్గుణ బ॥ అమావాస్య పా 5-40 ఉ శా రా 2-56 వ వ 2-16 మొ: 3-40 వరకు (శాలివాహన శకము: 4-1-1889) 25-3-1968 సోమవారము

"యోగతంత్రంబు సకల శాస్త్రోదితంబు, విను విశేషించి లోకైక విభుడు సెప్పె దీని నారాయణుండు మునిమానసీయ మిది మనంబునం దెలిసికొమ్మిద్ధ చరిత."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

24 మార్చి 1968

ఆదివారము

పత్రికా రంగములో గుత్తాధికారము

—(o)—

పార్లమెంటులో రేడియో, సమాచారశాఖ పద్దుమీద జరిగినచర్చకు సమాధానముగా రేడియో, సమాచారశాఖ మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు చెప్పిన విషయాలు జాగ్రత్తగా గమనించవలసినవి; ముఖ్యముగా పత్రికలలో గుత్తాధికారమునుగురించి రేడియో, సమాచారశాఖ మంత్రిగారు వెల్లడించిన అభిప్రాయాలు ప్రశంసాపాత్రమైనవి. ఇందుకు గోపాలరెడ్డిగారిని పత్రికా స్వాతంత్ర్యము కోరువారు, గుత్తాధికారమును యే రూపములోనైనను వ్యతిరేకించువారు గాఢముగా అభినందించగలరు. పరిశ్రమాధిపతుల యాజమాన్యాన పత్రికలు ఉండడమువలన స్వేచ్ఛాయుత ఆలోచనలకు, భావస్వాతంత్ర్యానికి ప్రతిబంధకములకలుగగలదనియు, గుత్తాధికారము పెరుగగలదనియు అందుచేత పరిశ్రమాధిపతుల చేతులలో పత్రికలు ఉండడము ప్రభుత్వానికి యిష్టములేదని శ్రీ గోపాలరెడ్డిగారు స్పష్టపరచినారు. పత్రికా ప్రపంచానికి సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించడానికి ప్రత్యేకించి గుత్తాధికారాన్ని అరికట్టడానికి అవసరమైన "ప్రెస్ కౌన్సిల్" స్థాపన కొరకు సత్వరముగా పార్లమెంటులో ఒక బిల్లు ప్రవేశపెట్టబడగలదని రేడియో, సమాచార మంత్రిగారు వెల్లడించినారు.

పత్రికలలోగుత్తాధికారాన్ని యెదుర్కొనడానికి, సమూలముగా గుత్తాధికారాన్ని నిర్మూలించడానికి పటిష్టమైన చర్యలను తీసుకొనవలసినన్నచో కొన్ని న్యాయశాస్త్ర సమస్యలు తలయెత్తవచ్చును; అందువలన అవసరమనితోచినచో రాజ్యాంగ చట్టానికి సవరణలు చేయవలసి రాగలదని సమాచారశాఖ మంత్రిగారు తెలిపినారు. మొత్తానికి పత్రికలలో రోజురోజుకు అధికమగుచున్న గుత్తాధికారము అన్ని విధాల దేశశ్రేయస్సుకు ప్రమాదకరమైనదను విషయాన్ని ప్రభుత్వము, ప్రజలు సకాలములో గుర్తించి వారని చెప్పవచ్చును. ఇటీవల పార్లమెంటులో రేడియో, సమాచారశాఖ పద్దుమీద చర్చ జరిగినపుడు చాలమంది సభ్యులు పత్రికలలోని గుత్తాధికారాన్ని తీవ్రముగా విమర్శించినారు. ఒక సభ్యుడు పత్రికలలో పడగ విప్పిన గుత్తాధికారము దేశానికి ప్రథమ శత్రువు అని తన ఆగ్రహాన్ని ప్రకటించినాడు. పరిశ్రమాధిపతుల, పెట్టుబడిదారుల గుత్తాధికారము క్రింద నలిగిపోయే పత్రికలు అన్ని విధాల చేటుగా పరిణమించుచున్నవి; గుత్తాధికారముక్రిందఉన్న పత్రికలలో పనిచేసే సంపాదకులకు, పాత్రికేయులకు అభిప్రాయ ప్రకటన స్వాతంత్ర్యముఉండదు. పెట్టుబడిదారులైన యజమానుల ప్రయోజనాలకు వ్యతిరేకముగా వెళ్లితి ఒక్క మాట పలుకడానికైనా వీలుండదు. గుత్తాధికారముక్రిందఉన్న పత్రికలకు జాతీయ ప్రయోజనాల కంటెను కోటీశ్వరుల వ్యాపార ప్రయోజనాలే చాల ముఖ్యము; ఈ పత్రికలవలన చిన్న చిన్న భారతీయ భాషాపత్రికల అస్తిత్వానికి, అభివృద్ధికి భంగము కలుగుచున్నది.

ఈ విషయాన్ని దృష్టి యందుంచుకొనియే కాలోలు చిన్న చిన్న పత్రికలను బలిచేసి పెద్ద పత్రికలు పెంపొందడము ప్రభుత్వానికి యిష్టములేదనియు, సర్వాధికారాలు కలిగిన యజమాని పెత్తనము క్రింద సంపాదకుల స్వాతంత్ర్యము, వ్యక్తిత్వము అణగిపోవడము ప్రభుత్వము సహించదనియు, యిది ప్రజల బాగుకు తగనిదనియు, అభిప్రాయాలను, ఆలోచనలను త్రొక్కిపెట్టెడిచోట ప్రజాస్వామ్యము పెర్ఢిల్లదనియు శ్రీ గోపాలరెడ్డిగారు ఉద్ఘాటించినారు. తమకు నచ్చిన వార్తలను, తమ యజమానుల ఆర్థిక, తదితర ప్రయోజనాలకు ప్రతిబంధకముకాని విషయాలను మాత్రమే తమ పత్రికలలో ప్రకటించే అలవాటు యీ గుత్తాధికారము క్రింద నలిగిపోయే పత్రికల వారికున్నది. గడచిన సాధారణ యెన్నికల సమయమున భారత ప్రధాని అంతటివారు చేసిన ప్రముఖ ప్రసంగాలను గుత్తాధికారము క్రింద అణగియున్న యీ గొలుసు పత్రికలు బహిష్కరించిన ఉదాహరణలున్నవి. మొన్న మొన్న ప్రకటితమైన వివియన్ బోస్ కమిషన్ నివేదికను యీ పత్రికలు అంటీ అంటనట్లు ప్రకటించినారు. పెట్టుబడిదారుల, పరిశ్రమాధిపతుల గుత్తాధికారపు పత్రికల విషపరిణామాలను భారత ప్రధాని అనేక పర్యాయాలు తీవ్రముగా ఖండించినారు; ఒక పరిశ్రమమీద మరొక పరిశ్రమ యాజమాన్యము వహించుట యని గుత్తాధికారపు గొలుసు పత్రికలను భారత ప్రధాని విమర్శించినారు. రేడియో, సమాచారశాఖ మంత్రిగారు పార్లమెంటులో వెల్లడించిన అభిప్రాయాలకు అనుగుణముగా పత్రికలలోని గుత్తాధికారాన్ని నివారించడానికి తగిన చర్యలను తక్షణమే తీసుకొనగలరని ఆశించుచున్నాము.

—

సుప్రీంకోరు వేసవి సెలవులు

న్యూఢిల్లీ, మార్చి 23

మే 18 నుండి జూలై 31వ తేదీ వరకు సుప్రీంకోర్టుకు వేసవి సెలవులు. ఈ వేసవి సెలవుల కాలములో జస్టిస్ గజేంద్రగడ్కర్, జస్టిస్ ఎం. హిదాయతుల్లాలు పనిచేస్తారు.

ప్రస్తుతాంశం:

చైనాపట్ల భారతదేశ వైఖరి: ఒక సమీక్ష

ఇటీవల కొన్ని వారాలుగా ప్రపంచములో పయిశేసేం, ఇంటర్ ఫ్యూలలోనయిశేసేం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పార్లమెంట్లో భారతదేశ విదేశీ విధానము గా పార్లంభమై ఏ యే రకాలుగా పరిణామము చెందుతూ వచ్చింది వివరించారు. మేదయినా ఒక దేశము అనుసరించే విదేశీ విధానము పేది చారిత్రిక సంఘటనలనూ, రాజకీయ పరిణామాలనూ దృష్టిలో ఉంచుకుని రూపొందుతుంటే అప్పటి ఆధారమూ లేకుండా వర్ధడదు. ఈవిధముగా గనక చూస్తే చైనా విషయములో మన విదేశీ ప్రతిపత్తిక మార్గాలు ఉన్నట్లు స్పష్టమవుతుంది. రానున్న సంఘటనలను కూడా గమనించే మన విదేశీ విధానం ఏర్పడింది. అయినప్పటికీ, పెకింగ్ ప్రభుత్వము విషయములో మనము ఎంత మాత్రము సుకారముగా వ్యవహరించలేదని, మన దేశాన్ని పటిష్టం చేసేందుకు చర్యలేవి మనము తీసుకోలేదనీ. దేశ పరిహద్దులను కట్టుదిట్టము చేయలేదని శాంతిశేకారు కొందరు తీకపోలేదు. కాని గడిచిన పన్నెండు సంవత్సరాలలోనూ మన విదేశీ విధానాన్ని కేవలము విషయప్రధానముగా పరిశీలించి చూచినట్లయితే మాత్రము ఈభావాలు యథార్థాన్ని చాటనవి తెలిపోతుంది. ఎప్పుడయితే మావో సేటుంగ్ పైన్యాంతి చైనా లొంగిపోయిందో ఆ దేశమంతటా ఆయన గారి మాటకు తిరుగులేకుండా పోయిందో మరి ఇక అప్పుడు ఆ ప్రభుత్వాన్ని గుర్తించడము సబబుకాక మరేమవుతుంది, కనకనే చైనాలో మావ్ ప్రభుత్వాన్ని భారతదేశము గుర్తించింది. స్నేహభావాన్ని వ్యక్తపరిచింది. అనియాలో స్థితిగతులు వెనకటి మోస్తరు లేవు మారాయి. ఆ సంగతి శాంతదేశము గుర్తించింది. వాస్తవిక దృష్టితో సంగతి వందర్భాలు గమనించింది. ప్రహ్మాండమయిన జనాభా అతి ప్రాచీనమయిన నాగరికతగల అతి విశాలమయిన చైనాకి ప్రాతినిధ్యం లేకుండా అన్యాయ్యమితి సక్రమముగా పనిచేయలేదని ఇంకా అనేక ఇతర దేశాలతోపాటు భారతదేశము కూడా భావించింది. అందుకనే యీ ప్రపంచ సంస్థలో చైనాకి ప్రవేశము కల్పించేందుకు పదే పదే ప్రయత్నించింది.

పరిహద్దువిషయములోకూడా మన దేశము సూతన వైఖరే వహించింది. చైనా ప్రచారపబ్లిక్ పర్వాడి ఒక సంవత్సరమయినా నిండకమునుపే వారి దేవలు టిబెట్ మీదికిపండు వెళ్ళాయి. అప్పటికి కాశ్మీరులో స్థితిగతులు ఇంకా ఒక దోవకు రాలేదు. ఆటుకొరియాలో యుద్ధము సంభవించింది. అంతరంగిక వ్యవహారాలను గుర్తించి, ముఖ్యంగా ప్రపంచ యుద్ధానంతరము మగిలిన ఆర్థిక వ్యవస్థను సరి అయిన పద్ధతిలో నిర్మించడము గురించి ముందు శ్రద్ధవహించాలని మన ప్రభుత్వము భావించింది. ఇక శక్తి సామర్థ్యాల విషయములో చూచ్చామా టిబెట్ సంఘటనమపురస్కరించుకునిచైనాతో యుద్ధానికి దిగే స్థితిలో లేదు భారతదేశము. చైనావారు వాస్తవముగా ముందుకు తొచ్చుప పోకుండా ప్రపంచములోని ఏ దేశమూ ప్రతిఘటించలేదు. కాని భారతదేశములోపాటు అనేక దేశాలు టిబెట్ ప్రజల దుస్థితికి జాలిపడ్డాయి. టిబెటు ప్రజల ఇక్కట్లను వీలయినంత తగ్గించేందుకూ, ఒక మోస్తరు శాంతియుత వాతావరణములో వారు తమతమ సమస్యలు చక్కబెట్టుకునేట్లు చూసేందుకూ మాత్రమే శాంతదేశము ప్రయత్నించగలిగింది. దౌర్జన్యయుతమైన తిరుగుబాటును టిబెటు ప్రజలపైన అణచివేసిన విధానము అని చైనా ప్రభుత్వము చెత్త పాటి ఇవ్వించింది. దలైలామాతో కలిసి చౌ ఎన్ లై మన దేశములో పర్యటించేట్లు చేయగలిగింది మన ప్రభుత్వము. దలైలామాకి, ఆయన ప్రభుత్వానికిగల భయసందేహాలలో కొన్నిటినయినా నివారించ గలిగింది. ఇదేమంత హీనమైన ఫలితము కాదు. దౌత్యరీత్యా.

చైనావారు టిబెటు మీదికి వెళ్ళి పడడాన్నిబట్టి హిమాలయ పరివేష్టిత ప్రాంతాల పరిస్థితిలో ప్రహ్మాండమైన మార్పులు రాబోతున్నాయన్న విషయము భారత దేశానికి స్పష్టపడిపోయింది. రానున్న పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారతదేశము తయారయింది. ఇది మన అంతర్జాతీయ విధానానికి అనుగుణముగానే జరిగింది. చైనాతో ఎంత ఎక్కువ కాలము ఘర్షణ పడకుండా ప్రశాంతముగా ఉండగలిగితే అంతమంచిది అనవరము అన్న పరిస్థితి కూడా ఏర్పడింది. చైనాతో స్నేహముగా శాంతియుత సహజీవనము సాగించాలని మనపాలాంధించింది భారతదేశము. అయితే దానితోపాటు పరిహద్దుప్రాంతాలలో పరిపాలనా వ్యవస్థను పటిష్టము చేయడానికి కూడా పూనుకుంది. నేపాలో చైనాతో మనకు పరిహద్దు అయిన మెక్ మాహన్ రేఖ వరకూ భారత ప్రభుత్వ ఆధిపత్యము గట్టిగా ఏర్పడింది. లడఖ్‌లోకూడా ఇలాంటి కృషే జరిగింది ఆక్సాయ్‌చిన్ ప్రాంతములో చైనావారు నిర్మించినరోడ్డు వరకూ.

ఈ పరిహద్దు ప్రాంతాలు మొదటి నుంచీ భారతదేశంలో అంతర్భాగాలే. వంద వందవత్సరాలుగా అక్కడ పరిపాలనా యంత్రాంగం అంటూ దాదాపు లేకుండా పోయింది. అక్కడ కట్టుదిట్టమయిన పరిపాలన అమలు జరపడము ఎంతో గడ్డు విషయమే. టిబెటులో చైనావారు స్థిరపడిపోయి ఉన్నారన్న వాస్తవాన్నిబట్టి చూస్తే ఇది చాలా జరూరు వ్యవహారంగాకూడా తయారైంది. ఈ పనిని ఎంతో చురుకుగా త్వరత్వరగా జరపడమయింది. చైనాలో ప్రముఖపు ప్రభుత్వం ఏర్పడి ఎన్నటినించీ ఆదేశాన్నిగురించి భారతదేశము వాస్తవిక దృక్పథాన్నే అనువరించింది. చైనాతో నిశ్శబ్దగా ఉండాలి అన్న మన ప్రయత్నము విఫలమైతే అయి ఉండవచ్చుగాక. కాని అలాంటి ప్రయత్నము మాత్రము తప్పకుండా జరపవలసిందే. అలాంటి విఫల ప్రయత్నాలు ఒక విధముగా ఆయా దేశాల ప్రతిష్ఠనూ శక్తిస్థోమతులనూ పెంపొందిస్తాయి కూడా.

—

రక్షణనిధి సేకరణకు యేర్పాట్లు

బహుమతి బాండ్లు ప్రభుత్వ సెక్యూరిటీలు కంపెనీ షేర్లు విరాళాలుగా యిచ్చే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 23

జాతీయ రక్షణనిధికి విరాళాలను బహుమతిబాండ్లు, కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ప్రభుత్వ సెక్యూరిటీలు, లేదా లిమిటెడ్ కంపెనీలలో షేర్లరూపము లోయిప్పుడు యివ్వటానికి వీలవుతుంది- రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా అధీనములపద్ద, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలపద్ద, దాని అనుబంధ బ్యాంకులపద్ద ఇట్టి విరాళాలు తీసుకోబడతాయి- ఈ విరాళాలకు జతపరచి అవి అమలుపరిగా యివ్వబడుతున్నట్లు లేఖగూడా, నిర్ణీతమయిన ఫారంలో, యివ్వాల్సుంది- బ్యాంకులలో ఈ బహుమతి పత్రపు ఫారాలు లభించగలవు- ప్రాంతరిపోర్టు రూపములో వున్న సెక్యూరిటీలమీద ఆ నోటుగల వ్యక్తి దాన్ని రిజర్వు బ్యాంకుకు బదిలీ చేస్తూ సంతకం చేయాలి- ప్లాట్ సర్టిఫికెట్లకు వాటిని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బదిలీచేస్తున్నట్లు బదిలీపత్రాన్ని గూడా జతపరచాలి. ఆ బదిలీ పత్రంలో సాక్షి సంతకము ఉండాలి. అదేవిధంగా జాతీయ రక్షణనిధికి విరాళముగా యివ్వబడే షేరు సర్టిఫికెట్లకు ఖాళీ బదిలీ పత్రాలను జతపరచాలి- ఆ బదిలీ పత్రాలు సరిగా సంతకం చేయబడాలి, సాక్షి సంతకం వుండాలి-

—

ముదికిపేటల నిర్మూలన కృషి

లోకసభలో కేంద్ర ఉపమంత్రి శ్రీ పి. ఎస్-వాస్కర్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23

ముదికిపేటల నిర్మూలన పథకాలకు వివిధ రాష్ట్రాలకు 1958 మార్చి 18 వరకూ రూ- 954.94 లక్షల రూపాయలు మంజూరు చేశారని, మద్రాసు నగరంలో తప్ప యితర ఏ పెద్ద నగరాలలోనూ ముదికిపేటల విషయమై అధికార పూర్వక సర్వే జరగలేదని కేంద్ర గృహాలు, పునరావాస కల్పన శాఖ ఉపమంత్రి శ్రీ పి- యస్- వాస్కర్ ఈనెల 21న లోకసభలో శ్రీ పి-ఆర్- చక్రవర్తి నిర్మాణకు ఇచ్చిన సమాధానములో తెలియజేశారు.

—

అఖిల భారత పత్రికా సంపాదకుల సభలు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 23

పాట్నాలో జరుగవలసిన అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ 18వ వార్షిక సభలు వాయిదా వేయబడినట్లు ఎ- ఐ- ఎన్- ఇ- పి- నుంచి ఒకప్రకటన విన్నవిడుదలైంది. ఈసభలు యెప్పుడు జరిగేది తర్వాత ప్రకటించ బడుతుందని ప్రకటనలో తెలుపబడినది.

వైద్యులకు, నర్సులకు శిక్షణ సౌకర్యాల విస్తరణ

అంటువ్యాధుల నిరోధానికి తీవ్రతర కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 23

రక్షణ కృషికి సంబంధించిన వైద్య ప్రణాళికలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు ఆశాఖ వార్షిక నివేదికలో తెలియజేయబడింది.

వైద్యులు, నర్సులు శిక్షణ పథకాలు, రక్షణకు సంబంధించిన పరిశోధనా పథకాలను పెంపొందించే దృష్టితో 1968-64 వ సంవత్సరపు ఆరోగ్య ప్రణాళిక సవరించబడింది. యితరపథకాల నిర్వహణ దశలలో మార్పులు చేయడానికి, కేంద్రం ఆధిపత్యముక్రింద నహాయక నర్సుల శిక్షణ, అండర్ గ్రాడ్యుయేట్ వైద్యవిద్యాభివృద్ధిపథకాలు చేర్చబడినవని ఆ నివేదికలో తెలియజేయబడింది.

1963-64 ఆఖరు నాటికి 10 వేల మంది అక్కవనర్సింగు సహాయకులకు శిక్షణ యివ్వవలసిఉన్నది. వివిధ ఆరోగ్యపథకాలకూ 1963-69వ సంవత్సరపు బడ్జెట్‌లో రు. 8708.53 లక్షలు కేటాయించబడింది. ఆ మొత్తం ఈ క్రింది మూడువద్దులక్రింద విభజించబడింది. (1) కేవలం కేంద్రపథకాలకు, రు. 474.289 లక్షలు, కేంద్ర ప్రతిపాదిత పథకాలు రూ. 890.00 లక్షలు, (3) కేంద్రం సహాయంచేసే పథకాలు రూ. 2648.67 లక్షలు.

తృతీయ పంచవర్షప్రణాళిక మొదటిలో కుటుంబ నియంత్రణ, దేశీయ వైద్య విధానాలు, పరిశోధనలు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్య- అన్న మూడు పథకాలు కేంద్రప్రతిపాదిత పథకాలక్రింద చేర్చబడినాయి. అతర్వాత గ్రామీణ పరిషత్తు, నగర ప్లానింగు, బృహత్పథకాలకు, నమూనా ప్రాజెక్టులకు సంబంధించిన పథకాలు కూడా పైవర్గములో చేర్చబడినాయి.

అంటువ్యాధుల నిర్మూలన విధానాలకూ జాతీయపథకాలు క్రింద సంవత్సరంలో తీవ్రంగా అమలుజరుపబడినాయి.

మశూచి

మశూచి నిర్మూలన కార్యక్రమం సుమారు 6 కోట్ల 89 లక్షల రూపాయల వ్యయముతో 1962 లో ప్రారంభించారు. పై మొత్తములో 1 కోటి రూపాయలు అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థనుమంజూరించింది.

1967 జనవరి 31 వ తేదీవాటికి ఈ పథకం 33 జిల్లాలలో పూర్తిగా అమలు జరిగింది. ఇప్పుడు మరో 125జిల్లాలలో అమలుజరుగుతున్నది. మొత్తం 58.65 మిలియనుల మందికి టీకాలు వేశారు. సోవియట్ ప్రభుత్వం 250 మిలియన్ మోతాదుల ఎండు టీకాల మందును బహుమానం చేసింది. ఇప్పటికి 180 మిలియన్ మోతాదులు వచ్చింది. మిగిలినది ఈ సంవత్సరం చివరలో రాగలదు.

మలేరియా

జాతీయ మలేరియా నిర్మూలనపథకము తొలిదశ పూర్తి అయింది. 1963 లో 146మిలియన్ ప్రజలుగలప్రాంతాలలో మందుచల్లడం జరిగింది. మలేరియా నిర్మూలన కార్యక్రమానికి తృతీయ ప్రణాళికలో రూ. 65 కోట్లు కేటాయించారు. 1963-68 వ సంవత్సరానికి ఖర్చు 19 కోట్ల 32 లక్షలని అంచనా.

కుష్ఠు వ్యాధి

జాతీయ కుష్ఠు నివారణ పథకము క్రింద వివిధ రాష్ట్రాలలో 1952 జూన్ వరకూ 143 కుష్ఠు చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. తృతీయ పంచవర్షప్రణాళికాకాలంలో కుష్ఠు నివారణ పథకాలకు రాష్ట్ర ప్రణాళికలలో 4 కోట్ల 24 వేల లక్షల రూపాయలు కేటాయించబడినాయి. 80 స్వచ్ఛంద సంస్థలకు భారతప్రభుత్వం ఆర్థిక సహాయము చేసింది. 1963-64 లో ఈ కార్యక్రమానికి 70 లక్షలు ఖర్చు కాగలదు. 1968-64 లో అవ్యయము రూ. 69,88,644 లుగా ఉండగలదు.

టి. బి- వ్యాధి

టి-బి- చికిత్సా కేంద్రాల స్థాపన, బి-సి-జి- టీకాల కార్యక్రమాల ద్వారా అదుపులో పెట్టడానికి తలపెట్టబడింది. జాతీయ టి-బి- నివారణ కార్యక్రమము క్రింద తృతీయ ప్రణాళికా కాలంలో 15 సంవత్సరాలలోపు వయస్సుగలవారిలో 100 మిలియన్ల మందికి పరీక్షలుజరపాలని నిర్ణయించబడింది. ద్వితీయ ప్రణాళిక ఆఖరుకు ఆస్పత్రులలో 5 వేల తయారోగులపడకలు ఉన్నాయి. తృతీయ ప్రణాళికాకాలములో మరో 5 వేల పడకలు యేర్పాటుచేస్తారు. సంచార ఎక్స్-రే శకటాలతో గ్రామాలకువెళ్ళి వ్యాధుల నిర్ధారణ కావిస్తున్నారు. తృతీయ ప్రణాళికా కాలములో 300 టి.బి. వ్యాధి చికిత్సాకేంద్రాలు యేర్పాటు చేస్తారు.

ట్రాకోమా

దేశంలో ట్రాకోమా వ్యాధి నివారణను తెలుసుకోవాలికి ఒక పటము తయారుచేయబడింది. ట్రాకోమా నివారణ జాతీయ కార్యక్రమము 1963-64 లో అమలుజరుపబడుతుంది. తృతీయ ప్రణాళికలో ఇందునిమిత్తం 10 లక్షల రూపాయలు కేటాయించబడినాయి.

కుటుంబ నియంత్రణ

కుటుంబ నియంత్రణ కార్యక్రమానికిగాను తృతీయప్రణాళికలో 2697 57 లక్షల రూపాయలు కేటాయించబడినాయి. కుటుంబనియంత్రణకార్యక్రమం క్రింద విద్య, సర్వేలు, శిక్షణ, పరిశోధనలు నిర్వహించబడతాయి. పునరావృత్తం కాని వ్యయము లోనూ నాటికి మారువంతులు, పునరావృత్తమయ్యే వ్యయములో నాటికి 75 వంతులూ కేంద్రం రాష్ట్రప్రభుత్వాలకు యిస్తున్నది. స్వచ్ఛంద సంస్థలూ, స్థానికసంస్థలూకూ కుటుంబ నియంత్రణ పథకాల అమలుకు నాటికి మారు తంతుల సహాయాన్ని కేంద్రం నుంచి పొందుతున్నాయి. కుటుంబ నియంత్రణకు సంబంధించిన పరిశోధనలు స్వదేశంలోనూ, విదేశాలలోనూజరపడానికి విదేశసహాయంతో ఫెలోషిప్పు కార్యక్రమము నిర్వహించబడుతున్నది.

ఔషధాలు

దేశంలో నకిలీ మందుల అమ్మకాన్ని నిరోధించడానికి ఔషధాల చట్టాన్ని సవరించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నిర్ణయించింది. కల్తీ మందులను, ప్రమాణాలకు తగ్గినఔషధాలను విక్రయించేవారిపై శిక్షాతీర్పు తీసుకుంటారు. ఆయుర్వేదమందులకూ యునానీ మందులకు ఔషధాలచట్టం వర్తింపజేయబడుతుంది- ధరలు పెరగకుండా చేయడానికి ఉత్పత్తిదారులు మందుల ధరల జాబితాలను చిల్లర వ్యాపారులకుఇవ్వాలనీ, చిల్లరవ్యాపారులు తమ దుకాణాలలో వాటినిప్రదర్శించాలనీ, ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది నకిలీ మందుల విక్రయాన్ని నిరోధించే తర్యల పరిశీలనకు ఉపమంత్రి అధ్యక్షత క్రింద మందుల ప్రమాణీకరణ సంఘం నెలకొల్పబడినది.

భారత వస్తుగుణదీపికను జాజాగా ఉంచడానికి నెలకొల్పబడిన సంఘం కృషిచేస్తున్నది. దేశీయ వైద్య విధానాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటున్నారు- ఆయుర్వేద వస్తుగుణదీపికను బయారుచేయడానికి ఒక సంఘం నియమించబడింది- హిమాలయ ప్రాంతములోనే మూలికల పరిశీలనకు క్రిందటి సంవత్సరములో పారిశ్వారంలో ఒక యూనిటు ఏర్పాటు చేయబడింది- ఆయుర్వేదపోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణ కేంద్రాలు మంజూరైనవి. నకిలీ మందులనీ, వాటి పరిశోధనాకలాపాలను విస్తరింపజేయాలనీ, మూలికా వనాలను పెంచాలన్న విషయాలు పరిశీలనలో ఉన్నాయి-

—

రాష్ట్ర ప్రైవేటు టీచర్ల సభలు

మే నెలలో జయపురకు టీచర్ల సంఘ కార్యవర్గం నిర్ణయం

విజయవాడ, మార్చి 23

రాష్ట్ర ప్రయివేటు టీచర్లు (ఎలిమెంటరీ) సంఘ కార్యవర్గ సమావేశం సంఘాధ్యక్షులగు శ్రీ లక్షవరము వీరభద్రరావు అధ్యక్షతన సంఘకార్యాలయము (విజయవాడ)లో యీనెల 4న సమావేశము జరిగినది-

సంఘకార్యవనమును పురస్కరించుకొని తెనాలి, సంబ్యాల, గుంటూరు, మంగళగిరి మొదలగు పలు ప్రాంతములనుండి సోదరసభ్యులు హాజరయి సమావేశము జరిపి ఈక్రింది తీర్మానాలను ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

తీ॥శే॥ మాజీ రాష్ట్రపతి డా॥ శ్రీ రాజేంద్రప్రసాద్ గారి అకాల మరణమునకు తమ గాఢసంతాపము తెలుపుచూ వారి ఆత్మశాంతికొరకు రెండు నిమిషాలు మౌనము పాటించబడినది-

హైస్కూళ్ల ఉపాధ్యాయులు ప్రైవేట్లను మైనేజ్‌మెంటుచేయువిధానమును అంతమొందించుచు, ప్రభుత్వము ద్వారా తగు చర్య తీసుకోవాలని కోరుతూ ఒక తీర్మానము చేయబడినది-

మునోపళలు విజయవాడ పట్టణములో 1968 మేనెల మొదటివారంలో రాష్ట్రవిద్యాశాఖామాత్యులు, రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులగు శ్రీ తిమ్మయ్య రాజుగారి ద్వారా అవ్వించేసుకొనుటకయి ప్రతి సభ్యుడు 5 రూ॥ తక్కువగాకుండా వారి శక్త్యానుసారముగా చందాఇచ్చుటకు తీర్మానించడమైనది.

రైవేటు మన దేశముపై జరిపిన దురాక్రమణను అతి తీవ్రముగా ఖండించుచూ ప్రభుత్వమునకు ఉడతాభక్తిగా సహాయపడుటకుతీర్మానించడమైనది.

నాగార్జునసాగర్ వద్ద యూనివర్సిటి నెలకొల్పే ప్రతిపాదన

ఢిల్లీలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు అసెంబ్లీలో విద్యామంత్రి వెల్లడి

హైదరాబాదు, మార్చి 23

నాగార్జున విశ్వవిద్యాలయం గుంటూరులో నెలకొల్పాలన్న ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలోలేదని రాష్ట్రవిద్యామంత్రి నిన్న అసెంబ్లీలోశ్రీ తిరుమల సమయములో శ్రీ నాదిశా

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
ఆదివారం 24—5—1963 హైదరాబాదు

రాజర్షి రాజేంద్రబాబు

(బేడేమూర్తి 24 ఆదివారం సాయం సంధ్యా సమయాన 6 గంటలకు మూసీ నదిలో శివాలయఘాట్ వద్ద ("నయాపూల్") రాజర్షి రాజేంద్రబాబు చితాభస్మనిమజ్జన జరుగుతున్నది.

రేపే ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 8 గంటలవరకు గాంధీ భవనము అవరణలో ఆ చితాభస్మ పాత్ర ఉంచబడి శ్రద్ధాంజలి అర్పించబడుతున్నది.)

సత్య జ్ఞానముతో సదా జీవనివలె గాంధీ మహాత్ముడు, ధర్మదీక్షతో క్రిస్మా, విష్ణు, మహేశ్వరుల వలె జిన్నా, రాజేంద్రబాబు, వల్లభాయిలు తమతమ పాత్రలను శాలాను గుణ్యముగా, నిర్వహణ సమ్మతంగా, శాంతి యుతంగా, విజయ ప్రదంగా, ఆదర్శ ప్రాయంగా నిర్వహించి- సామ్రాజ్య వాదుల చెరనుండి-భారత మాత బంధ విముక్తిచేసి, స్వతంత్ర భారత్ రిపబ్లిక్‌ను స్థాపించి మనకు పూజ్యనీయులైరి.

మహా పురుషులు, జీవించినప్పుడూ భౌతిక దేహమును విడచిన పిమ్మటా వారు మార్గదర్శకులే. వారి భావాలు. సిద్ధాంతాలు. ప్రవచనాలు. రచనలు, కార్య నిర్వహణా పద్ధతులు ప్రజాభ్యుదయమునకు ప్రాతిపదికలు. అందుచే చరిత్రాత్మక ప్రముఖ వ్యక్తుల పేరిట జరిపే చరిత్రోత్సవాలు, వెలాళ్ళ స్మారక చిహ్నాలు -వారి సంస్మరణ ద్వారా- జన బాహుళ్యములో ఏకత్వం కలిగి, దీనితో కార్యోన్ముఖులు కావడానికి కారణమవుతాయి.

రాజేంద్రుని గుణగణం

ఒక మహామానవుడైన రాష్ట్రపతిగా- రాజర్షిగా-జీవించి, 1963 ఫిబ్రవరి 28న భౌతిక దేహమును విడచిన ధన్యజీవి బాబు రాజేంద్ర ప్రసాద్, సమ్మిళిత నిరాడంబరత రాజేన్ బాబు కాహ్య భూషణాలు. అంతరంగికముగా ఆయనది ప్రశాంత చిత్తం, విచిత్రమైన హృదయం. సత్యంవద, ధర్మంచర వారి జీవితాలు. నిజాయితీ నిష్పక్షపాతం అనిరంతర ప్రజా సేవా తత్పరుని కార్య విధానం. నిరుపమాన దేశభక్తి, అసమాన కారుణ్యం పాటి లేని త్యాగమూర్తి సంపద. కార్య రంగంలో కర్మయోగి. జ్ఞానక్షేత్రములో మహా జ్ఞాని. సర్వశాస్త్ర సత్యవస్తువు యందు సత్యాన్వేషి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.

విద్యార్థిగా అన్ని పరీక్షలలో- విశ్వవిద్యాలయ- ప్రథమ స్థానం అలంకరించిన మేధా శక్తిసంపన్నుడు వ్యాయవాదిగా నిపుణతతో ధనాన్ని గౌరవాన్ని అర్జించి పాట్నా 'బార్' లో ప్రప్రథమముఖుడుగా గుర్తింప బడిన ప్రతిభా శాలి. విశేష అదాయం కల్గే వృత్తిని విరజించి, భారత మాత పనలో నిమగ్నుడు కావడం, ఆరోగ్యం పరిశీలిస్తూనా కావుతో ఆదేశానుసారం ముప్పయ్ తుంటి వదనిని త్యజించి. కాంగ్రెస్ మున రేగటం, మరొక పర్యాయం రాష్ట్రపతి కావడానికి అవకాశము ఉన్నప్పటికి స్వయంగా వదులుకొని సత్యాన్వేషణలో నిమగ్నం కావడానికయి పదవిని త్యజించి, జీవితం పర్యంతం చదువు రాజేంద్రుని త్యాగదీక్షకు కొన్ని ఉదాహరణలు మాత్రమే- వీరి జీవితంలో భూకంపం వచ్చిన సందర్భములో ప్రాణాన్ని పైకంలెక్కచేయకుండా అవారోగ్యంగా ఉంటూనే, దేశంనలు మూలకు తిరిగి- జనధికారిగా, ఆవాడ 23 కోట్ల నిధిని సేకరించి, జాగ్రత్తగా పద్ధతిలో యోగపర్చి ప్రజలను ఆదుకున్న పరిణామ పేరుకు, పరిపాలన జాబు, భారత చరిత్రలో అయనచేసిన దేశ సేవకు ప్రత్యేకస్థానం ఉంది. వారి కార్య నిర్వహణా పద్ధతులు కావి తరాలవారికి ఉత్తమ పరవక్లు.

మనదేశంపై పైవాకమ్యూనిస్టులు దురాక్రమణకయి దాడి చేసినప్పుడు, అది, నిష్పక్షపాత మార్గద ప్రతిపత్తి వహించే ఆధ్యాత్మికతపై, సర్వ మత ముల సహన భావంతో దేయూ నిచ్చే సహజత మతంపై, నిరక్ష వర్ధక్యముల సమన్వయమైన సనాతన ధర్మముపై, మానవత, సహజీవనం అదిగా గల పశ్చాత్పరి జాయాల సంపుటి అయిన భారతీయ సంస్కృతి పై. ఉత్తమ ప్రజాస్వామ్య విధానమయిన మనరాజకీయ పద్ధతిపై దాడి అని భావించి, వాటి రక్షణార్థమై సర్వ శక్తులు వినియోగించి పోరాడమని గర్జించిన రాజనీతికోవిదుడు మనమాజీ రాష్ట్రపతి- ఆణుఆయుధాలను నిషేధించాలని జరిపిన పథకు ఆధ్యక్షత, ఆ ఉద్యమానికి నాయకత్వం వహించుట,- విశ్వశాంతికి మానవకోటి అభ్యుదయానికి మారణాయుధాల వల్ల కలిగే అనర్థాలను గుర్తించిన- రాజేంద్రుని ప్రగాఢ శాంతి ప్రియత్వం యొక్క కావ్యరూపాలు మాత్రమే.

రాజేన్ బాబుది స్వార్థరహితమైన, నర్వజనుల శ్రేయస్సును శాంక్షించే పశ్చాత్రియమైన సమగ్రదృష్టి, సమ్మిళిత విధానము, ఆధునికావసరాలకు అనుగుణ్యముగా- ఆధ్యాత్మిక జ్ఞానం అందరిలలో- శాస్త్రీయ విజ్ఞానాన్ని రూపొందించాలని నిశ్చయించిన "సైన్సు అండ్ స్పిరిచ్యుయలిటీ సెమినార్" వారి ఆధ్యక్షతనే పాట్నాలో 1962 డిసెంబరు 28 లగాయతు 1963 జనవరి 2 వరకు జరిగినది. అయన అస్తమించినవారే రాజేంద్రుడు పాట్నా విశ్వ విద్యాలయ స్నాతకోపన్యాసం ఈయవలసి ఉంది. అందుకయి వారు ముందుగా తయారు చేసిన ఉపన్యాసంలో- నేటి సమాజము నశ్వరం సక్రమంగా పర్యవసానముతో ముఖాభివృద్ధి చెందవలెనన్న, అన్ని రంగాల కార్యక్రమాలు అధ్యాత్మిక, నైతిక పాత్రపదికలపై రూపొందించబడాలని, అందు ముఖ్యంగా విద్యా విధానంలో ఆధ్యాత్మిక నైతిక ప్రబోధాలకు ప్రత్యేక ప్రత్యేక పథకం వహించాలని ఈ కార్యక్రమం సాగించవలసిరిది ప్రభుత్వంకాదు. ప్రభుత్వేతర సంస్థలే నని- వివరించారు- ఈ రెండూ, వానప్రస్థంలో రాజేంద్రుడు కలిగి యున్న యోచనలకు ప్రతిబింబాలు. ఈ సదాశయాలు సత్వరం సఫలీకృతం కావాలనెడిది విశ్వావాదాంతరం. ఆ మార్గమొక్కటే, అశాంతితో, ఆందోళనతో జనమటంటే లోకానికి వేడు కరణ్యం.

రాజేన్ బాబుకు మనతో ల సన్నిహితత్వం

సత్యజ్ఞానముతో ఏకత్వము గ్రహించిన సజ్జాని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్. భాషా భేదాలేక, జాతి, మత, కులవర్గ, పార్టీ, ప్రాంతీయాది వాదాలకు అతీతుడు. విశ్వసమైక్యత కాంక్షి, అందరూ అన్యోన్యముగా పరస్పర సహకారం చేసుకుంటూ పురోగమించాలనెడిది వారి ధ్యేయం. విశాల హృదయంతో. దూరదృష్టితో వాస్తవిక పరిస్థితులను గుర్తించే వారు మన సైద్ధాంతికాలను వగరాన్ని భారత రెండవ రాజధానిగా గుర్తించి ప్రతి ఏటా రాష్ట్రపతి కనీసం తీ వారాల పాటయినా, ఇచ్చట నివసించాలనే సాంప్రదాయాన్ని సృష్టించారు.

దేశములో ప్రధాన ప్రాముఖ్యత అధికారి అయిఉండకూడా. జనతా సాధారణముగా కమనించే సమస్యలను, సమస్యాలయంతో అతి నిరాడంబరంగా నెరవేర్చిన దేవ్వరి. 1952లో సర్వోదయ పాత్రి పాత్రి ఉత్సవం ఆయన హైదరాబాదులో చేశారు- వేడా ఉద్యమం నలుదిక్కల పైపని ఆయన చేసుకుంటి. 1960లో స్వాతంత్ర్యదినోత్సవం రాజేన్ బాబును ఒక్కసారి మాట్లాడాలని ఉంది అని కోరుకు చేయగా ఢిల్లీలోని అత్యవసరపనులను వాయిదా వేసి- హైదరాబాదునుండి పరాసరి విమానాశ్రయానికి వెళ్ళి, పహాడ్ మీద సభ విజయవంతంచేసిన శ్రీయోత్సాహాన్ని ప్రసాద్ బాబు 1961 ఏప్రిల్ లో మళ్ళీ గోదావరి జిల్లా ఎంగుటూరు దుర్గు పాట్నా విశ్వ విద్యాలయ స్నాతకోపన్యాసం ఈయవలసి ఉంది. అందుకయి వారు ముందుగా తయారు చేసిన ఉపన్యాసంలో- నేటి సమాజము నశ్వరం సక్రమంగా సర్వతో ముఖాభివృద్ధి చెందవలెనన్న, అన్ని రంగాల కార్యక్రమాలు అధ్యాత్మిక, నైతిక పాత్రపదికలపై రూపొందించబడాలని, అందు ముఖ్యంగా విద్యా విధానంలో ఆధ్యాత్మిక నైతిక ప్రబోధాలకు ప్రత్యేక ప్రత్యేక పథకం వహించాలని ఈ కార్యక్రమం సాగించవలసిరిది ప్రభుత్వంకాదు. ప్రభుత్వేతర సంస్థలే నని- వివరించారు- ఈ రెండూ, వానప్రస్థంలో రాజేంద్రుడు కలిగి యున్న యోచనలకు ప్రతిబింబాలు. ఈ సదాశయాలు సత్వరం సఫలీకృతం కావాలనెడిది విశ్వావాదాంతరం. ఆ మార్గమొక్కటే, అశాంతితో, ఆందోళనతో జనమటంటే లోకానికి వేడు కరణ్యం.

రాజేన్ బాబుకు మనతో ల సన్నిహితత్వం

సత్యజ్ఞానముతో ఏకత్వము గ్రహించిన సజ్జాని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్. భాషా భేదాలేక, జాతి, మత, కులవర్గ, పార్టీ, ప్రాంతీయాది వాదాలకు అతీతుడు. విశ్వసమైక్యత కాంక్షి, అందరూ అన్యోన్యముగా పరస్పర సహకారం చేసుకుంటూ పురోగమించాలనెడిది వారి ధ్యేయం. విశాల హృదయంతో. దూరదృష్టితో వాస్తవిక పరిస్థితులను గుర్తించే వారు మన సైద్ధాంతికాలను వగరాన్ని భారత రెండవ రాజధానిగా గుర్తించి ప్రతి ఏటా రాష్ట్రపతి కనీసం తీ వారాల పాటయినా, ఇచ్చట నివసించాలనే సాంప్రదాయాన్ని సృష్టించారు.

దేశములో ప్రధాన ప్రాముఖ్యత అధికారి అయిఉండకూడా. జనతా సాధారణముగా కమనించే సమస్యాలను, సమస్యాలయంతో అతి నిరాడంబరంగా నెరవేర్చిన దేవ్వరి. 1952లో సర్వోదయ పాత్రి పాత్రి ఉత్సవం ఆయన హైదరాబాదులో చేశారు- వేడా ఉద్యమం నలుదిక్కల పైపని ఆయన చేసుకుంటి. 1960లో స్వాతంత్ర్యదినోత్సవం రాజేన్ బాబును ఒక్కసారి మాట్లాడాలని ఉంది అని కోరుకు చేయగా ఢిల్లీలోని అత్యవసరపనులను వాయిదా వేసి- హైదరాబాదునుండి పరాసరి విమానాశ్రయానికి వెళ్ళి, పహాడ్ మీద సభ విజయవంతంచేసిన శ్రీయోత్సాహాన్ని ప్రసాద్ బాబు 1961 ఏప్రిల్ లో మళ్ళీ గోదావరి జిల్లా ఎంగుటూరు

శ్రీ ప్రభాకర్ జీ

లో జరిగిన 18వ ఆంధ్రాంగత సర్వోదయ సమ్మేళనకు- విశేషంగా రాష్ట్రపతి బాధ్యకలు ఉన్నప్పటికి- ప్రత్యేక అభిమానంతో ఏతెంచి, ఆ మహోత్సవములో- అప్పటి రాష్ట్రపతి "టామ్" అనంతరం, ప్రభుత్వ పదవులను వేటిని స్వీకరించక సేవజీవితాన్ని సర్వోదయ ఉద్యమానికే అంకితం చేస్తాలని- బహిరంగ ప్రకటన చేశారు- రాష్ట్రపదవీ విరమణ అనంతరం, అస్వస్థులుగా- వలుకాపు ముప్పు అహ్వానాలు వస్తూనే వెళ్ళగ. మన ముఖ్యమంత్రి స్వయంగా వెళ్లి అహ్వానించగా ప్రేమతో మన్నించి హైదరాబాద్ విచ్చేసి, మన మధ్య మనలో ఒకరుగా ఉంటూ ఆ అస్వస్థ స్థితిలోనే మనం సాధించేతత్వకూలలో పనారిరి చారు- వారి ఉత్సాహ బలంతోనే శాంతి స్థైర్యపై ఆరులకల సంకల్పాలు సేకరించి దేశంలో అగ్రస్థానాన్ని పొందగలిగాం. ఇంకా ఇట్టి ఉదంతాల నెన్నింటినో పేర్కొనవచ్చు. మొత్తానికి రాజేంద్రబాబు మన హృదయ జాంధవుడు అనిన అతిశయోక్తి కాజాలదు.

మనకర్తవ్యం

సదాశయుడు, సద్వర్తనుడు, సత్కీర్తి సంపాదించిన సహృదయుడు, సర్వవిధముల ధార్మిక శ్రేయోమార్గ దర్శి అయిన బాబు రాజేంద్ర ప్రసాద్ గారి దివంగతి, అవాడే యిలా కొనియాడ బడ్డారు; "రాజేంద్రబాబు త్యాగము, భారతదేశమునకు గౌరవించ తగిన అమూల్యమయిన ఆదర్శ సంపద. ఉత్తమ విధానాలను అనుసరిస్తూ, కార్యసాధన పాగించే వాయకత్వమునకు కావలసిన శుభలక్షణాలు ఆయనలో మూర్తీభవించి ఉన్నాయి. విన ప్రమతతో వ్యవహరిస్తూ యుండుటలో ఆయన సాటిలేని మేటి నాయకుడు.

రాజేంద్రుడు మనకు మార్గదర్శి చిరస్మరణీయుడు. అందుచే ఈనెల 24వ తేదీ ఆదివారము ఉదయము 7 గంటల లగాయతు సాయంకాలము 8 గంటలవరకు గాంధీ భవనము ఆవరణలో వారికి శ్రద్ధాంజలి అర్పించి, అటుపై ఊరేగుతూ వెళ్లి, దూరాసీదిలో- ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఎదుట (నయాపూల్) వద్ద సాయంసంధ్యా సమయంలో సముచిత గౌరవాభిమానాలతో వారి చితాభస్మ నిమజ్జన జరుపబడును. అటుపై స్థిరమయిన, వారి స్మారక చిహ్నాము వేలకొల్పవలసి ఉంది.

వైజ్ఞానిక ప్రగతి:-

మాట్లాడు దృష్టిబొమ్మ

పచ్చటి పొలాల మధ్య ఒక వెదురు మీద రంగులు వేసి బోర్డులు చిన్న కుర్రో, ఒక చిత్రకారపుగడ్డి బొమ్మో, అందరినీ ఆకర్షిస్తూ కనబడుకుంది. ఇటువంటి దృష్టిబొమ్మ వల్ల పైరు చెడుదృష్టిమంచి పశువర్యాయల బారినుంచి రక్షించబడుతుందని వారి విశ్వాసం. కాని పశువులు కూడా కొంత కాలం అయే సరికి దృష్టిబొమ్మకి భయపడడంమానివేస్తాయి. ఈ మధ్య నేపాళ్ళ మజర్మనీలో ఇంతకన్న పంటలని బాగా కాపాడే దృష్టిబొమ్మ నొకదానిని కనిపెట్టారు చిత్రకారులైన ఆకారంతోపాటు. చిత్రకయిన భయంకరమైన శబ్దాలుచేసే యీ దృష్టిబొమ్మలు పశువులని భయపెట్టి పంటలను రక్షించడంలో ఎంతో తోడ్పడతాయి. అధికోత్పత్తి చేయుమని రైతులని ప్రోత్సహించడంలో, వారికి, యిటువంటి సాధనాలు కల్పించినట్లయితే పంట యిక్కడికంగా యింటికి రావడానికి వీలవుతుంది.

ప్రపంచం అంతటిలోనూ ప్రసిద్ధి చెక్కిన ఓపెన్ హోమ్ ద్రాక్షతోటల తోటి రసభరితమైన ద్రాక్ష గుత్తులని పశువుల బారినుండి ఎలా కాపాడడమన్న ప్రశ్న తోటల యజమానులని చిరకాలముగా బాధించింది. కాని యీ సమస్యగురించే జర్మనీ శాస్త్రవేత్తలు యిక్కడ దేశాల శాస్త్రజ్ఞులు కలిసి ఫ్రాంక్ ఫర్టు నగరంలోని పశువులు ఏరిశోధనాలయంలో సమగ్రంగా పరిశీలించి జరిపిన పరిశోధనల ఫలితంగా, మాట్లాడే యీ దృష్టిబొమ్మకి కనిపెట్టారు.

ఓపెన్ హోమ్‌లోని నూరు ఎకరాల దాక్షతోటలు పశువుల పాలపకుండా కాపాడడమెలాగన్న సమస్యని ఫ్రాంక్ ఫర్టులోని యీ పరిశోధనాలయంగత మూడు సంవత్సరాలనుంచి పరిశీలిస్తోంది. ఈ సమస్యని సమగ్రంగా పరిశోధించడానికి, దేశంలోనుగు మూలలనుంచి యితర దేశాలనుంచి శాస్త్రవేత్తలని సమావేశ పరిచారు. వీరందరు పరిశోధనల ఫలితంగానేమంట సత్యం కాకుండా, పశువులని యాత్ర పశువులతో తరిమి వేయవచ్చునని కనుగొన్నారు. పెలిఫోను సిద్ధాంతం మీద పని చేసే యీ పరికరం ఒకటేపు రిశాద్దు కేంద్రంనుంచి, చేపు రిశాద్దు లని తొడిస్తే గర్జ్ధ్వాలా పట్టుపక్కల నున్న భాగాలలో ప్రసారం చేస్తారు. వీటి వల్ల ప్రతిగా రకర శబ్దాలమల వల్ల పశువులు భయపడి ఎగిరిపోతాయి దీని వల్ల చాలామంది కావలా తిరగ పనపరంలేకుండా, పైగా కుర్స్ పనోయంతో ఒక్కమనిషి చాలా పెద్ద భాగాలలో కూడా పంట కాపాడడానికి వీలవుతుంది. పశువు వస్తున్నాయనగానే చేపు రిశాద్దు పెడితే అవి పారిపోతాయి. దీనివల్ల ద్రాక్షగుత్తుల మీద ప్లాస్టిక్ గుడ్డలు కట్ట నక్కరలేక సూర్యరశ్మి సరి పక్కుతాగా పండడానికి వీలవుతోంది.

ఈ సాధనం తయారు చేయడంలో అన్నిటికన్న జటిలమైన సమస్య, దానిని తయారు చేయడంకన్న, ఏ ధ్వనులవల్ల పశువులు భయపడతాయన్నది. సాధారణముగా ఏ విధమైన శబ్దమైనా కొంతకాలం పాటే పశువులని, భయపెడుతుంది. తర్వాత వాటి కవి అలవాటు పడతాయి. అందుచేత వారు, ఏయే జాతుల పశువులు, ప్రమాద పరిస్థితులలో, తోటి పశువులని హెచ్చరిక చేయడానికి ఉపయోగించే హెచ్చరిక ధ్వనులేమిటో కనిపెట్టవల్సివచ్చింది. అధ్యయనలు నిరవగానే ఆయాజాతుల పశువులు నిరంతరం భయపడి పారిపోతాయి. ఈ రకం పరిశోధనకి వారు చాలా కాలం శ్రమపడి ఈ మాట్లాడే దృష్టిబొమ్మని తయారు చేశారు.

ఫ్రాంక్ ఫర్ట్ నగరంలో పశువుల రక్షణా కేంద్రం శాస్త్రజ్ఞులు పశువుల క్షామకి సంబంధించిన ఈ రకం పరిశోధనలని చాలా కాలముగా చేస్తూనే వున్నారు. ఈ కేంద్రం యిర్యుడు తన రజతోత్సవాలు ఇరుపుకుంటోంది. పశువులకి సంబంధించిన పరిశోధనలు జరపే శాస్త్రజ్ఞులందరూ ఈ కేంద్రం చేస్తున్న పనిని అభినందించిన వారే. ఫ్రాంక్ ఫర్టులో ఈ కేంద్రం పశువుల రక్షణకోసం ఏర్పాటు చేసినతోటలో 120 రకాల జర్మన్ పశువులు. 400 రకాల అన్యదేశాల పశువులున్నాయి. ఈ తోట నిర్మాణ పద్ధతి చాలా ఆదర్శప్రాయంగా ఉండడంచేత, దీనివిలాలా యితర దేశాలలో అనుసరిస్తున్నారు. టోకియో నగరంలోవున్న కేంద్రం యింతమించు యిదే పద్ధతితో తమ తోట ఉంచాలని చేశారు.

ఈ కేంద్ర నిర్మాణానికి, నిర్వహణకి, నాలుగు వేల మంది ప్రజలు స్వచ్ఛందంగా పనాయం చేస్తున్నారు. వీరంతా జర్మనీజాతి పశువులు ఎప్పుడు గుర్రుమని పెడతాయో అటు ఆలచాట్లు ఏమిటో, ప్రకృతి ఏమిటో గమనించి వివరాలు కేంద్రానికి అంత చేస్తారు. ఈ కేంద్రం తాను చేపట్టిన సమాచారాన్ని అంతటినీ, ఉపాధ్యాయులకే. పశువులకు అభిమానంగల యితరులకి తెలియచేసి, పశువులని మనుష్యుల బారినుంచి రక్షించడానికి ప్రయత్నిస్తారు.

సంతకానికి ఏడు వేల రూపాయలు

మహాప్రసిద్ధ ఇటాలియన్ చిత్రకారుడు రాఫేల్ క్రైస్తవ మతాధికారికి యిచ్చిన ఒకరసీదుపై రాఫేల్ చేసిన సంతకాన్ని వేలం పాడగా, దానిని మార్ బర్గ్ నగర పౌరుడొకడు 7,000 రూపాయలిచ్చి కొనుక్కొన్నాడు.

పిల్లలకి ప్రీతి అయిన రంగులు

సిందూరం, ఎరుపు, నారింజ, నీలి, పసుపు, ఈ రంగులు పిల్లలకెంతో ప్రీతి అయిన రంగులని ఎన్నో సర్వేలలోవున్న మనస్తత్వ పరిశోధనాలయం వారు కనిపెట్టారు. వీరు పిల్లలకిచ్చిన రంగుల గురించి పరిశోధనలు జరపడానికి 5-7 సంవత్సరముల మధ్య వయస్సుగల 800 మంది బాలబాలికల బాహ్యానిచారు అన్నిరకముల వస్తువులు ఏర్పాటు చేసి వారికి నచ్చిన రంగుల పెన్నులో మన్నారు. నచ్చిన వారిలో మాటికి 7గురు అకు ప్రత్యేకాగుండన్నారు. ఈ పరిశోధనల నాధారం చేసుకునిజర్మన్ బొమ్మల పరిశ్రమల యజమానులు కిండర్ గార్టన్ పరికరాలు, ఆట వస్తువులు తయారు చేస్తున్నారు.

(గ్లోబల్)

కమ్మని కూరవుంటే నే కడుపు నిండా తినగలం!

"జెంట్లో కూరల్లేవు. ఊరోళ ఏం వండాలో తెలియుటంలేదు" అని ఒక గృహిణి పక్కింట మామ్మగారితో వాపోతే, అవునమ్మా! కూరలు కొనలేకపోతున్నాము! ధరలు మరీ మండిపోతున్నాయి! రాత్రే అల్లుడు గారొచ్చి కూర్చున్నాడు! వానని మరీ యిరిగావుంది" అని ఆ మామ్మగారు మరింత వాపోయింది.

"మా అన్నయ్యకు ఏం కూర వండావు వదినా?" అని ఒక వదుచు పరామర్శగా పక్కింటి కోడలి నడిగితే "ఏం వండుతాను? రోజూ దబ్బులు పెట్టి కూరలు కొని వంసార మెక్కడ దేస్తాం! వెధవ గోంగూర కాడ కూడా కరువై పోయింది? నాలుగువరియాలు పులుసు పెట్టి, నాలుగు అప్పడాలు వేశాను" అని వాపోతుంది ఆ "వదిన" గారు మరదలు పిల్లతో!

ఎక్కడో, పరొద్దిమంది గృహిణులే తప్ప, కూరగాయలకొనం వాపోవడం, కూరగాయలను ఎక్కువ డబ్బుపెట్టి కొనలేకపోవడము-ఆనేది రాలా మంది పనికల పెదుర్కొనే సమస్య-పట్టణాలలో అయితే ఎక్కువగా ఆద్దెయిండ్లలోనే నివసిస్తూవుండటము మూలముగా. అలుబాపుతో టానికి కూడా జాగాలేని పరిస్థితుల్లో కూరగాయలు ఎవరికి వారు పండించుకోవడం అంతగా వీలుపడదనే చెప్పుకోవాలి! మరిపల్లెటి ప్రాంతాలలో ప్రజలయినా, ప్రక్కలనో, ఎంతో కొంత దొడ్డి వుంటుంది కూరగాయలను పండించుటలో ఇలాంటి పెరటి దొడ్లనుగనుక వినియోగపరుస్తే ప్రక్కంటి మామ్మగారు, పొరుగింటి కోడలుగారు పైవిధంగా వాపోవనవు పరములేదు. గ్రామాలలో నివసించే రైతులు పొలంగట్లమీద ఏవో చాల్లు కూరపాదులు పెడితే వర్షాకాలము లొచ్చి కూరగాయలు లేకుండా వస్తాయి. కాని గృహిణులు కూడా తమ యింటి ఆవరణలో వాలుగురలాల కూరగాయలు వర్షాకాలములోనే గాకుండా అన్ని కాలాలపాటు పండించే కృషిచేస్తే తమ అవసరమైన వాటినే గాకుండా, ఎక్కువగా పండించి మిగిలిన వాటిని అమ్మి, వాలుగు డబ్బులు సంపాదించుకునే మార్గము ఏర్పాటుచేసుకోవచ్చు! కూరగాయలు పండించడము ఒక కళ అయినప్పటికీ, అంతకష్ట సాధ్యమైనదికాదు. "మన దొడ్లోనే మనయింటిల్లపాదికి అవసరమైన కూరగాయలను మనమే పండించుకోవాలి" అనే లక్ష్యము, దీక్ష వుంటే చాలు.

ఎవరి కవసరమైన కూరగాయలు వారే పండించుకోవాలి

వర్షేది చేసవికాలం! చేసవి కాలములో కొన్ని ప్రాంతాలలో మంచి నీళ్ళే దొరకవు త్రాగటానికి, యిక కూరగాయల సంగతి—చేరే చెప్పాలా? ప్రకృతిశక్తులు సహకారంగా లేని కొన్నిచోట్లవ్వు, అన్నివనరులూ కలిగిన ప్రాంతాలలో చేసవికాలంలో కూరగాయలు పండించి మీరు తినండి, మరి నలుగురికి పరవళా చేయండి, అనలు మీరు కష్టపడి, మీ చేతులతో పెంచిన వంగచెట్టు నుండో, బెండచెట్టు నుండో అప్పటికప్పుడ పనరమైన వాలుగు కాయలను కాజాగా కోసి, వండి తింటూన్నపుడు నిజంగా మీకెంత ఆనందంగావుంటుంది చెప్పండి! ఆకూర తింటున్నంతసేపూ-" మేం వండించిన కూరగాయలు"అని తలుచు

వాటాన్ని అంతటినీ, ఉపాధ్యాయులకే. పశువులకు అభిమానంగల యితరులకి తెలియచేసి, పశువులని మనుష్యుల బారినుంచి రక్షించడానికి ప్రయత్నిస్తారు.

శ్రీటి. ఆర్. రావ్

గడ్డివాములమీదకు గుమ్మడి, బూడిద గుమ్మడి, చెక్కిళ్ళ మొదలగువాటిని ప్రాకిస్తారు. మరికొంత మంది చట్టా రాపేసి కంచెమీదకు కాకర, ఆకాకర' దొండ, బీర, బచ్చలి మొదలగువాటిని ప్రాకించి నిపుణతతో వారికవసరమైన కూరగాయాలలో కొద్దిగానైనా పండించుకో గలుగుతారు. ఇంకా ఎందుకు చెప్పవలసివచ్చిందంటే- వూరికనే కాలాన్ని వృధాపుచ్చే బదులు- "వూనిపడైనాను ఒకమంచికార్యము" చేయవలే! రోజూ ఒక గంటసేపు ఇట్లోనివారందరూ కలిసి కృషిచేసే ఆరోజుకు కావలసిన కూరగాయలను పెరట్లోనే పండించుకోవచ్చును.

"వెనక చూడక ముందుకడుగిడు"

ఇలాంటి పరిస్థితులలో "వెనక చూడక ముందుకడుగిడు"అని పనోకని గురజాడ యిచ్చిన సందేశాన్ని అనులువరచటానికి సిద్ధపడాలి! మరి యీచేసవిలో మీరూ కూరగాయలు పండించటానికి సిద్ధపడుతున్నారు కదూ! మంచిదే! అయితే యీ క్రింద చెప్పే వాలుగు మాటలు తెలిసి చేసుకొని మీక్కృషి ప్రారంభించండి! మీరు తప్పక సఫలీకృతులవుతారు.

మీ కున్న ఖాళీ ప్రదేశ మెంత? దానిలో పండించాల్సిన మీకిష్టమైన కూరగాయలేమిటి? మీ కుటుంబానికవసరమైన కూరగాయలెన్ని? మీకున్న ఖాళీ ప్రదేశాన్ని పూర్తిగా వినియోగపరచుకోనేటట్లు చేసేదెలా? ఒక్కొక్క రకాని కెంతెంత స్థలము కావలసివుంటుంది? సంవత్సరం పొడుగునా కూరగాయలు పండించాలంటే ఎలాంటి ప్లానుచేసుకోవాలి అనే విషయాలను గురించి మనం ఒకసారి ఆలోచించి తగు ప్లానును తయారు చేసుకుంటే మంచిది.

120 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పుగల ఖాళీస్థలమున్న. అందులో చక్కటి ప్లాను ప్రకారము కూరగాయలను పండించుటకు కృషి చేసిన, నలుగురుగల కుటుంబము బయటకుపోయి కూరగాయలను ఏరోజనూ కొనక్కరలేదు. పైపెచ్చు తామే అదపాదడపా ఎక్కువగా మన్న కూరగాయలను స్నేహితులకూ, చుట్టాలకూ యివ్వవచ్చు.

సంవత్సరము పొడవునా కూరగాయలు పండించుకోనే పద్ధతులను గురించే. అలాగే ఖాళీస్థలములేని పట్టణాలలో కొట్టెలలో కూరగాయలు పండించే పద్ధతులను గురించి మరికొన్ని వాక్యాలలో తెలుసుకుందాం! ఇపుడు ఈ చేసవి కాలములో పండించే కూరగాయలేమిటి? ఎలాపండించాలి మొదలగు విషయాలను గురించి యీ వ్యాసంలో చర్చిద్దాం!

ఎలాంటి నేలలు కావాలి?

మరి రాళ్ళు రప్పలతోనిండివున్న గట్టినేలకన్న, మెత్తగానుండే ఎలాంటి నేలలో నైనా కూరగాయలు పండించవచ్చు! అంతకుముందా నేలమీద గడ్డి కలుపుమొక్కలు పెరుగుతూయుంటే ఆ నేలలో కూరగాయలు చేపడంగా పండించ జానికవకాశముంటుందని తెలుసుకోవచ్చు! అయితే యీనేల మీద మట్టుకు నీడ పమాణముండరాదు. ఎండముందు ఆరుగంటల సేపు అయినా ఎండకగవాలి.

నేలను తయారుచేయుట

నేలను ఒక అడుగులోతువరకూ బాగా ప్రత్యి అందులోనున్న రాళ్ళు రప్పలను పూర్తిగా ఏరివేయాలి. తర్వాత గడ్డంను మెత్తగా నలగగొట్టి అడుగున చదునుచేయాలి. తర్వాత 10 అడుగుల పొడవు, 3 అడుగుల వెడల్పుగానురడేటట్లుగా చిన్న చిన్న మళ్ళు నేర్పాటుచేసి, మళ్ళ మధ్య, ఒక అడుగు వెడల్పున నీరు పారించుటకుగాను చిన్నబోదెలనేర్పాటుచేయాలి. వర్షపునీరు ఆమళ్ళలో నిలువయుండరాదు.

తనపెరటిలో పెంచేవంగ పెళ్ళకులమధ్య పైపాటుచేస్తున్నవనిత.

నోరూరించే గంపెడు కూరగాయలు

విత్తనాల నెన్నుకొనుట!

సాధారణముగా బజారులోనో, ఎవరో యిచ్చిన కూరగాయవిత్తనాలు మంచివై యుండాలి. లేకపోతే చేసే కృషి యావన్నా వృధాఅవుతుంది. కాబట్టి స్వచ్ఛమైన మేలజాతి కాజా కూరగాయ విత్తనాలనే మీరు సంపాదించాలి. మీప్రాంతీయ వ్యవసాయ శాఖవారి దిపోలనుండినాని, మీగ్రామ సేవకుని దగ్గరగాని మంచివిత్తనాలను సంపాదించుకోవచ్చును. అలు ఎవరికి కావలసిన విత్తనాలు వారే తయారుచేసుకొనుట ఉత్తమము.

ఎరువులు వేయుట

సాధారణము మనము పండించే కూరగాయలన్నీ విత్తిన రెండు లేక మూడు నెలలలోనలనే కోసుకుంటాయి. అందులేతనే కూరగాయ మొక్కలకు సమైన ఎరువులు విరిగా చేయాల్సి వుంటుంది. అందులోనూ పాదులు పెట్టేముందే ఎక్కువ ఎరువులు వేయాలి. ముఖ్యంగా బాగా చివికిన పశువుల ఎరువుగానీ, కంపోస్టు ఎరువుగానీ జల్లించినది 100 చదరపుటడుగుల నేలకు ఒక బండి చొప్పున వేయాలి. ఆనేలను అరంగుళముల మేర తవ్వగానే, ఎరువులన్నీ పూర్తిగా కలిసిపోవునట్లు చేయాలి.

మొక్కలు కొంచెము పెద్దవికాగానే రసాయన అమ్మోనియము సల్ఫేటు, 2 1/2 పౌండ్ల సూపర్‌ఫాస్ఫేటు, ఒక కేజీ పొటాషియం క్లోరైడ్ మిశ్రమ కలిపిన మిశ్రమాన్ని ఒక్కొక్క మొక్క కుడుపు

ఆ మ్మోనియం సల్ఫేటులాంటి దానిని 10 గ్రాములకొకటి చొప్పున కలిపి, ఆ ఎరువునీటిని మొక్కలకుపోయవచ్చు! పైన చూచిన ఎరువులలో మీగడపాటులో వున్న వాటిని పరిమాణ మోతాదులో కూరగాయ పైరులకు వేసిన ఎక్కువ కాపు లభిస్తుంది.

ఏయే కూరలు పండించుకోవాలి

చేసవికాలములో అనేక రకాల కూరగాయలను, ఆకుకూరలను పండించుకోవచ్చు! అన్నిటికంటె చేసవి కాలములో ఆకుకూ

వారఫలములు

శ్రీ మదాచార్య రఘునాథ చక్రవర్తి

21-3-1968 ఆదివారము నుంచి 30-3-1968 శనివారము వరకు

గ్రహగతి: కర్కాటకములో కుజ, రాహువులు- మకరములో శని, కేతువులు- 24 వరకు శుక్రుడు-కుంభములో 24 నుంచి శుక్రుడు-మీనములో బుధ, రవి,గురులు-కుంభ, మీన, మేష, వృషభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆహారోగ్యము, దుఃఖము, వైరము, విడువని వ్యయము, కలహము, శత్రుభీతి సంప్రాప్తమవుతవి. 24 వరకు అనమానము 24 నుంచి సంతోషము. అశ్విని-25 వరకు మిత్రజనసహాయము 26 నుంచి రాజకీయ వ్యవహారాటంకము. 27 ఇష్టమిత్రగోష్ఠి అర్థనము. భరణి-25 వరకు స్వాధికారాభివృద్ధి 26నుంచి రాజకీయవ్యవహార జయము. 27 బంధు దర్శనము భోజనము వల్ల వీరసము ఇష్టమిత్రగోష్ఠి అతిమిత్రగోష్ఠి. కృత్తిక-25 వరకు స్వప్రజ్ఞాకార్యారోపణము 26 నుంచి రాజకీయ వ్యవహార జయము. 27 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్త్ర సందర్శనము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై మధ్యాంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము, లాభము ఇనుమడించి యుండుంది. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. ఆరోగ్యము బాగుంటుంది. కాని కుటుంబ అశిష్టము కలహము సంప్రాప్తమవుతవి. 24 వరకు స్త్రీలాభము 24 నుంచి అనమానము 24 వ తేదీ నుంచిది. రోహిణి-25 వరకు అకారణ శత్రుత్వము 26 నుంచి మిత్రజన సహాయము. 24 బంధుదర్శనము ధనవ్యవహారములో అలోచన ఇష్టమిత్రగోష్ఠి అరణ్య వస్తుప్రాప్తి 28 బంధుదర్శనము సంఘములో గౌరవము ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శత్రు. మృగశిర-25 వరకు విచిత్ర వస్త్ర లాభము 26 నుంచి స్వాధికారాభివృద్ధి. 24 బంధు దర్శనము ధన వ్యయమై వ్యయత్నము. 28 బంధు దర్శనము మృదు మధుర వచార్థ శకుణము. 29 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. అయవ్యయమైన కాలము. శత్రువులు నశించిపోతారు. కాని కలహము, ధనవ్యవహారము, హాని, విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 24 వరకు భీతి 24 నుంచి స్త్రీలాభము. 25, 26 తేదీలు మంచివి. ఆర్ద్ర 25 వరకు యత్నీకృత కార్యావ్యయము 26 నుంచి ప్రయత్నముతో కార్యసాధనము. 25 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 29 బంధు దర్శనము. శుభవార్తలు విమట. ఇష్టమిత్రగోష్ఠి నిర్మల మనస్సు. పునర్వసు-25 వరకు రాజకీయ వ్యవహారాటంకము 26నుంచి ఆకస్మిక ధన వ్యయము. 25 బంధు దర్శనము ధనలాభము. 29 బంధుదర్శనమునాటకములు సినిమాలు చూచుట 30 ఇష్టమిత్రగోష్ఠి చిత్రి వస్త్రధారణ.

కర్కాటకము:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. కాని కార్య విఘ్నములు, భేదము, దరిద్రదశ, దండుగలు, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 24 వరకు క్లేశము 24 నుంచి ముప్పిరిగొన్న భీతి. 27,28 తేదీలు మంచివి. పుష్యమి-25 వరకు రాజకీయ వ్యవహార జయము 26 నుంచి ఆత్మబంధు వైషమ్యము. 26 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాలోగము. 29 బంధు దర్శనము అన్యస్థల నివాసము. ఇష్టమిత్రగోష్ఠి శోకవిలాసము. ఆశ్లేష-25 వరకు రాజకీయ వ్యవహార జయము 26 నుంచి ప్రాణమిత్రవైషమ్యము. 26 బంధు దర్శనము అప్రియవార్తా శ్రవణము 30 బంధు దర్శనము మానపోల్లాసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము

